# జనరల్ నాలెడ్జ్

కె. కృష్ణారెడ్డి



ప్రజాశక్తి బుక్‌హౌస్

# జనరల్ నాలెడ్జ్

కె. కృష్ణారెడ్డి
ప్రముఖ చరిత్ర రచయిత,
సివిల్ సర్వీసు పరీక్షల బోధకుడు

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర
హైదరాబాద్-20. ఫోన్ : 27660013

71534

ప్రచురణ సంఖ్య : 1123

ప్రథమ ముద్రణ : ఫిబ్రవరి, 2010

ద్వితీయ ముద్రణ : మార్చి, 2012

వెల : ₹.130

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్

1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-20. ఫోన్ : 27608107

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | అంతర్జాతీయ సంస్థలు: ఐజిఒలు & ఐఎన్‌జిఒలు | 5 |
| 2. | క్రీడలు, క్రీడా కారులు | 21 |
| 3. | అవార్డులు, పురస్కారాలు | 33 |
| 4. | సంస్కృతి | 42 |
| 5. | పుస్తకాలు, రచయితలు | 43 |
| 6. | మీడియా: ప్రింట్, ఎలక్ట్రానిక్ | 48 |
| 7. | కార్పొరేట్ ప్రపంచం | 55 |
| 8. | రక్షణ, భద్రత | 58 |
| 9. | శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం | 63 |
| 10. | ప్రపంచ వింతలు, ఇతరాలు | 71 |
| 11. | భారత రాజ్యాంగం - దాని పరిధి | 91 |
| 12. | రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ | 101 |
| 13. | ఆర్థిక సర్వే, బడ్జెట్లు | 107 |
| 14. | అంతర్జాతీయ రౌండప్ | 116 |
| 15. | జాగ్రఫీ అండ్ సైన్స్ | 133 |

# ముందుమాట

**నే**డు పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య విపరీతంగా పెరగడంతో పాటు వారికోసం పుస్తకాలు కూడ తామర తంపరగా ప్రచురితమవుతున్నాయి. వాటిలో తమ అవసరాలను తీర్చకలిగిన పుస్తకాలను ఎంపిక చేసుకోవడం ఉద్యోగార్థులకు ఓ పెద్ద సమస్యగా ఉంది. పైగా వాటిలో సాధికారమైనవి ఏవో తేల్చుకోవడం మరింత కష్టంగా ఉంది. ఈ స్థితిలో సులువైన, సురక్షితమైన మార్గం ప్రామాణిక రచయితల పుస్తకాలపై మాత్రమే ఆధారపడటం. ఆ ఉద్దేశంతోనే కొద్దికాలం క్రితం కె కృష్ణారెడ్డి రచించిన 'జనరల్ స్టడీస్, అబ్జెక్టివ్ ప్రశ్నలు– సమాధానాలు' పుస్తకాన్ని అందించాము. ఇదే రచయిత 'జనరల్ నాలెడ్జ్'ను ప్రచురిస్తున్నాము. జాగ్రఫీ, చరిత్ర, సంస్కృతి, ఎకానమీ, సైన్స్ తదితర అంశాలకు సంబంధించిన వివరాలను వీటిలో ఆయన పొందుపరిచారు. పోటీ పరీక్షల కోసం సన్నాహానికి ఈ రెండు పుస్తకాలు అనివార్యమైనవని వేరుగా చెప్పనక్కరలేదు.

కె. కృష్ణారెడ్డి ఆంధ్ర దేశంలోనే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాలకు చెందిన విద్యార్థి, ఉద్యోగార్థులకు సైతం చిరపరిచితులు. ఇటీవల కాలం వరకు దేశ రాజధాని ఢిల్లీ నగరంలో సివిల్ సర్వీసు పరీక్షల శిక్షణా సంస్థను సమర్థవంతంగా నిర్వహించారు. ఇప్పుడు దేశంలోని పలు ప్రాంతాలలో విద్యార్థులకు సివిల్ సర్వీసు, ఇతర పోటీ పరీక్షలలో శిక్షణ అందిస్తున్నారు. వారు చరిత్ర విషయాల ప్రముఖ రచయిత. భారత దేశ చరిత్ర, ప్రపంచ చరిత్ర సంస్కృలపై వారు రచించిన అనేక గ్రంథాలు విశేషాదరణ పొందుతున్నాయి. ప్రజాశక్తి బుక్ హౌస్ గత ఏడాది ప్రచురించిన 'భారత సమగ్ర చరిత్ర' ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలు, స్వాతంత్ర్య పోరాటం– అనే నాలుగు వాల్యూములు విద్యార్థి, ఉద్యోగార్థులే కాకుండా చరిత్ర పట్ల ఆసక్తి కలిగిన సాధారణ పాఠకులు సైతం చక్కగా వినియోగించుకుంటున్నారు.

**ప్రజాశక్తి బుక్‌హౌస్,**

**హైదరాబాదు.**

# 1. అంతర్జాతీయ సంస్థలు

**అంతర్జాతీయ ప్రభుత్వ సంస్థలు (ఐజిఒలు)**

## ఐక్యరాజ్యసమితి

**తొలినాటి ఐజిఒలు:**

- తొలి ఐజిఒ అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్‌ను 1865లో స్థాపించారు. దీనికి అంతర్జాతీయ టెలిగ్రాఫ్ యూనియన్ అని పేరు పెట్టారు. ఇక రెండవ ఐజిఒను యూనివర్సల్ పోస్టల్ యూనియన్ పేరుతో 1874లో నెలకొల్పారు. ఈ రెండు సంస్థలు ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ఏజెన్సీలుగా పనిచేస్తున్నాయి.
- మొట్టమొదటి అంతర్జాతీయ శాంతి సదస్సు 1899లో హేగ్‌లో జరిగింది. వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు అందుబాటులో వున్న వనరులను వినియోగించుకోవడం, యుద్ధాలను నివారించడం, యుద్ధ సామాగ్రి వినియోగానికి సంబంధించిన నిబంధనలను క్రోడీకరించడం మొదలైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. శాశ్వత మధ్యవర్తిత్వ కోర్టును ఈ సమావేశంలో నెలకొల్పారు. ఇది 1902లో పనిచేయడం ప్రారంభించింది.
- ఐక్యరాజ్యసమితికి ముందు లీగ్ ఆఫ్ నేషన్స్ (దేశాల కూటమి)ని నెలకొల్పారు. మొదటి ప్రపంచ యుద్ధ సందర్భంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో దీనిని 1919లో స్థాపించారు. అంతర్జాతీయ సహకారాన్ని అభివృద్ధి చేసేందుకు, శాంతి, భద్రతలను నెలకొల్పే ధ్యేయంతో పారిస్ శాంతి ఒప్పందంలో భాగంగా నెలకొల్పారు.
- అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ)ను పారిస్ శాంతిఒప్పందంలో భాగంగా నెలకొల్పారు. ఇది లీగ్ ఆఫ్ నేషన్స్‌కు అనుబంధ సంస్థగా వుంది. రెండవ ప్రపంచ యుద్ధాన్ని నివారించడంలో విఫలం కావడంతో లీగ్ ఆఫ్ నేషన్స్ పనిచేయడం నిలిపివేసింది.

**ఐక్యరాజ్యసమితి నేపథ్యం :**

- లీగ్ వ్యవస్థ విఫలం కావడంతో మరింత సమర్ధవంతమైన కూటమి అవసరం ఏర్పడింది. చర్చిల్, రూజ్‌వెల్ట్ సంతకాలు చేసిన అట్లాంటిక్ ఛార్టర్‌లో (1941 ఆగస్టు 14)లో దీనికి సంబంధించిన వివరణ వుంది.

- దీనికి ఈ పేరును అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్. డి. రూజ్‌వెల్ట్ పెట్టారు. 1942 జనవరి 1న "డిక్లరేషన్ బై యునైటెడ్ నేషన్స్" (ఐక్యరాజ్య సమితి డిక్లరేషన్)లో తొలిసారిగా ఉపయోగించారు.
- అమెరికాలో 1944లో జరిగిన డంబర్టన్ ఓక్స్ సదస్సు సాధారణ అంతర్జాతీయ సంస్థ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు చేసింది.
- చివరగా శాన్‌ఫ్రాన్సిస్‌కో సమావేశం 1945 ఏప్రిల్ 25న జరిగింది. వీటో విధానాన్ని చిన్న దేశాలు తొలుత వ్యతిరేకించినప్పటికీ చివరకు స్థూలంగా ఒక అంగీకారం కుదిరింది.

**ఐక్యరాజ్యసమితి వ్యవస్థ పుట్టుక:**

- ఐక్యరాజ్యసమితి ఛార్టర్‌పై 50 దేశాల ప్రతినిధులు 1945 జూన్ 26న సంతకాలు చేశారు. శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో ఈ సంతకాల కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి హాజరు కాని పోలెండ్ ఆ తరువాత సంతకం చేసి 51 సభ్యదేశాల కూటమిలో చేరింది.
- ఛార్టర్ 1945 అక్టోబర్ 24న అమలులోకి వచ్చింది. ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న ఐక్యరాజ్యసమితి దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా పరిణమించింది. నేడు ప్రపంచంలో ప్రతి దేశం ఐక్యరాజ్యసమితిలో భాగమే. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితిలో 191 దేశాలు సభ్యులుగా వున్నాయి.

**ఐక్యరాజ్యసమితి ప్రధాన విభాగాలు:**

- ఐక్యరాజ్యసమితిలో ఆరు ప్రధాన విభాగాలున్నాయి. అందులో ఐదు - సర్వసభ్య సమావేశం (జనరల్ అసెంబ్లీ), భద్రతా మండలి, ఆర్థిక, సామాజిక మండలి, ట్రస్టీషిప్ మండలి, సచివాలయం (సెక్రటేరియట్) - న్యూయార్క్‌లోని ప్రధాన కార్యాలయంలో ఇవి కార్యక్రమాలు నిర్వహిస్తుంటాయి. ఇక ఆరవ ప్రధాన విభాగమైన అంతర్జాతీయ న్యాయస్థానం నెదర్లాండ్స్‌లోని హేగ్‌లో వుంది.

**ఐక్యరాజ్యసమితి వ్యవస్థ:**

అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంక్, మరో 12 స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలను ప్రత్యేక ఏజెన్సీలుగా పిలుస్తారు. ఇవన్నీ సహకార ఒప్పందాల ద్వారా ఐక్యరాజ్యసమితితో అనుబంధంగా ఉన్నాయి.

ఇందులో ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలు. ప్రభుత్వాల మధ్య ఒప్పందాల ద్వారా వీటిని నెలకొల్పారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ, యూనివర్సల్ పోస్టల్ యూనియన్ వంటి ఇందులోని కొన్ని సంస్థలు ఐక్యరాజ్యసమితి కంటే పురాతనమైనవి.

ఐక్యరాజ్యసమితి శరణార్థుల హైకమిషనర్ కార్యాలయం (యుఎన్‌హెచ్‌సిఆర్), ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి), ఐక్యరాజ్యసమితి శిశునిధి (యూనిసెఫ్) వంటి ఐక్యరాజ్యసమితి కార్యాలయాలు, కార్యక్రమాలు, నిధులు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తుంటాయి.

ఈ సంస్థలు అన్నీ జనరల్ అసెంబ్లీ లేదా ఆర్థిక సహకార మండలికి తమ కార్యకలాపాలపై నివేదికలు సమర్పిస్తుంటాయి. ఆయా సంస్థలకు విభిన్నమైన పాలనా వ్యవస్థలు, బడ్జెట్‌లు, సచివాలయాలు ఉన్నాయి. ఐక్యరాజ్యసమితితో కలిపి వీటినన్నిటినీ ఐక్యరాజ్యసమితి కుటుంబం లేదా ఐక్యరాజ్యసమితి వ్యవస్థ అని పిలుస్తారు.

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ఏజెన్సీలు: ఈ క్రింద పేర్కొన్న ప్రత్యేక ఏజెన్సీలు, సంస్థలు, ప్రోగ్రామ్‌లు ఐక్యరాజ్యసమితితో నేరుగా సంబంధం కలిగివున్న సంస్థలుగానో లేదా ప్రత్యేక ఒప్పందాల ద్వారా ఐక్యరాజ్యసమితిలో చేరినవిగానో వున్నాయి.

**ఎఫ్ఎఒ (ఆహార, వ్యవసాయ సంస్థ)** : రోమ్‌లో 1945లో నెలకొల్పారు. వ్యవసాయ ఉత్పత్తిని పెంచేందుకు, ఆహార భద్రత చేకూర్చేందుకు, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఇది కృషి చేస్తుంది.

**జిఎటిటి (జనరల్ ఎగ్రిమెంట్ ఆన్ టారిఫ్స్ అండ్ ట్రేడ్):** జెనీవాలో 1948లో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీనిని 1994 నుండి డబ్ల్యుటిఒ (ప్రపంచ వాణిజ్య సంస్థ)గా పిలుస్తున్నారు. సుంకాలు, ఇతర ప్రతిబంధకాలను తగ్గించడం ద్వారా అంతర్జాతీయ వాణిజ్యాన్ని పెంపొందింప చేసేందుకు ఇది ఉద్దేశింపబడింది. ప్రపంచ వాణిజ్య నిబంధనలను రూపొందిస్తుంది.

**ఐఎఇఎ (అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ) :** 1957లో వియెన్నాలో నెలకొల్పారు. ఇది స్వతంత్ర ప్రతిపత్తిగల అంతర్ ప్రభుత్వ సంస్థ. ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణలో పనిచేస్తుంది. అణు ఇంధనాన్ని శాంతియుత ప్రయోజనాలకు, భద్రతకు వినియోగించేలా కృషి చేస్తుంది.

**ఐసిఎఒ (అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ) :** 1947లో మాంట్రియల్‌లో నెలకొల్పారు. సురక్షితమైన,భద్రతతో కూడిన, సమర్ధవంతమైన విమాన రవాణాకు సంబంధించిన అంతర్జాతీయ ప్రమాణాలను నిర్దేశిస్తుంది. పౌర విమానయాన రంగానికి సంబంధించిన అన్ని విభాగాలలో అంతర్జాతీయ సహకారానికి సమన్వయ కర్తగా పనిచేస్తుంది.

**ఐఎఫ్ఎడి (అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి సంస్థ నిధి) :** రోమ్‌లో 1977లో ప్రారంభమైంది. వర్ధమాన దేశాలలో నిరుపేదల్లో పౌష్టిక ఆహార ఉత్పత్తి పెంచేందుకు అవసరమైన ఆర్థిక వనరులను సమీకరిస్తుంది.

**ఐఎఫ్‌సి (అంతర్జాతీయ ఆర్థిక సంస్థ) :** 1955లో వాషింగ్టన్‌లో నెలకొల్పారు. సభ్యదేశాలలో ప్రవేట్ సంస్థలను ప్రోత్సహించడం ద్వారా ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుంది.

**ఐఎల్ఒ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) :** 1919లో జెనీవాలో నెలకొల్పారు. కార్మికులు తమ బాధ్యతల నిర్వహణకు దోహదం చేసే పరిస్థితులను మెరుగు పరిచేందుకు, ఉపాధి అవకాశాలను పెంపొందింప చేసేందుకు అవసరమైన విధానాలను, కార్యక్రమాలను రూపొందిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు పాటించే కార్మిక ప్రమాణాలను నిర్దేశిస్తుంది.

**ఐఎంఎఫ్ (అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ) :** 1945లో వాషింగ్టన్‌లో స్థాపించారు. అంతర్జాతీయ ఆర్థిక సహకారాన్ని పెంపొందింప చేస్తుంది. ఆర్థిక సుస్థిరతను కలిగిస్తుంది. ఆర్థిక సంబంధ విషయాల్లో సలహాలు, సూచనలుచేసి సహాయం అందజేస్తుంది.

**ఐఎంఒ (అంతర్జాతీయ మారిటైం సంస్థ) :** 1959లో లండన్‌లో నెలకొల్పారు. అంతర్జాతీయ నౌకావిధానాలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తుంది. సముద్ర రవాణా ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. నౌకల ద్వారా సముద్ర జలాల కాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేస్తుంది.

**ఐటియు (అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్) :** 1947లో జెనీవాలో ప్రారంభమైంది. అన్ని రకాల టెలీ కమ్యూనికేషన్ సదుపాయాలను మెరుగుపర్చడంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందింప చేస్తుంది. రేడియో, టి.వి. ఫ్రీక్వెన్సీల వినియోగాన్ని సమన్వయంచేస్తుంది. భద్రతా చర్యలను అభివృద్ధి పరచి పరిశోధనలను నిర్వహిస్తుంది.

**యుఎన్‌సిటిఎడి (ఐక్యరాజ్యసమితి వర్తక, అభివృద్ధి సదస్సు) :** 1964లో జెనీవాలో ప్రారంభమైంది. వర్థమానదేశాల ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసే ధ్యేయంతో అంతర్జాతీయ వాణిజ్యాన్ని అభివృద్ధి పరుస్తుంది.

**యుఎన్‌డిపి (ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం) :** 1945లో న్యూయార్క్‌లో ప్రారంభమైంది. సహజ సిద్ధమైన మానవ వనరులతో సంపదను ఉత్పత్తి చేసే సామర్ధ్యాన్ని మెరుగుపర్చుకోవడంలో వర్ధమాన దేశాలకు సహకారం అందజేస్తుంది.

**యుఎన్ఇపి (ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం) :** నైరోబిలో 1972లో ప్రారంభమైంది. అంతర్జాతీయ పర్యావరణ సహకారాన్ని, అందుకు సంబంధించిన వివిధ అంశాలను అభివృద్ధి చేస్తుంది.

**యునెస్కో (ఐక్యరాజ్యసమితి విద్య, శాస్త్ర, సాంస్కృతిక సంస్థ) :** 1946లో పారిస్‌లో నెలకొల్పారు. అందరికీ విద్య, సాంకేతికాభివృద్ధి లక్ష్యాలతో పాటు ప్రపంచ సహజసిద్ధమైన, సాంస్కృతిక సంపదను పరిరక్షించడం, సైన్స్, పత్రికా స్వేచ్ఛ, కమ్యూనికేషన్‌లో అంతర్జాతీయ సహకారం కోసం కృషి చేస్తుంది.

**యుఎన్ఎఫ్‌పిఎ (ఐక్యరాజ్యసమితి జనాభా కార్యకలాపాల నిధి) :** 1967లో న్యూయార్క్‌లో నెలకొల్పారు. జనాభా సంబంధిత కార్యక్రమాలను ఇది అభివృద్ధి చేస్తుంది. పాప్యులేషన్ డైనమిక్స్, సమాచార సేకరణ, విధి విధానాల రూపకల్పనకు కృషి చేస్తుంది.

**యుఎన్‌హెచ్‌సిఆర్ (ఐక్యరాజ్యసమితి శరణార్థుల హైకమిషనర్) :** 1950లో జెనీవాలో నియమితులయ్యారు. శరణార్థులకు అంతర్జాతీయ రక్షణ కల్పించడంలో సహకరిస్తారు.

**యూనిసెఫ్ (ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శిశు అత్యవసర నిధి) :** 1946లో న్యూయార్క్‌లో స్థాపించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించి శిశుసంక్షేమానికి కృషిచేస్తుంది.

**యూనిడో (ప్రపంచ పారిశ్రామికాభివృద్ధిసంస్థ) :** 1967లో వియన్నాలో నెలకొల్పారు. వర్ధమాన దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి కోసం కృషి చేస్తుంది. ఇందుకవసరమైన సాంకేతిక సహాయాన్ని సలహా సర్వీసులను, శిక్షణలను అందజేస్తుంది.

**యుపియు (యూనివర్సల్ పోస్టల్ యూనియన్) :** బెర్న్‌లో 1947లో నెలకొల్పారు. తపాలా సర్వీసుల అంతర్జాతీయ నిబంధనలను రూపొందిస్తుంది. తపాలా వ్యవహారాల్లో సహకారం కోసం కృషి చేస్తుంది. అవసరమైన సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది.

**డబ్ల్యుహెచ్ఓ (ప్రపంచ ఆరోగ్య సంస్థ) :** 1948లో జెనీవాలో స్థాపించారు. ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అవసరమైన కార్యక్రమాలను రూపొందించడంలో సహాయం అందజేస్తుంది. ప్రజలందరూ సాధ్యమైనంత మేరకు గరిష్ట స్థాయిలో ఆరోగ్య ప్రమాణాలను పాటించేలా కృషి చేస్తుంది. టీకాలు వేయడం, ఆరోగ్య సమాచారాన్ని అందించడం, ప్రజలను చైతన్యపర్చడం, అవసరమైన మందులను సరఫరా చేయటానికి కృషిచేస్తుంది.

**విపో (ప్రపంచ మేథోహక్కుల సంస్థ) :** 1967లో జెనీవాలో నెలకొల్పారు. అంతర్జాతీయ మేథోహక్కుల పరిరక్షణకు కృషిచేస్తుంది. కాపీరైట్లు, ట్రేడ్‌మార్కులు, పారిశ్రామిక నమూనాలు, పేటెంట్లలలో సహకారాన్ని అభివృద్ధి చేస్తుంది.

**డబ్ల్యుఎంఓ(ప్రపంచ వాతావరణ పరిశోధనా సంస్థ) :** 1950లో వియన్నాలో నెలకొల్పారు. భూవాతావరణం, వాతావరణం మార్పుపై శాస్త్రీయ పరిశోధనలను నిర్వహిస్తుంది. వాతావరణానికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం బదిలీ చేసుకోవడంలో సహకరిస్తుంది.

అంతర్జాతీయ పునర్నిర్మాణ, అభివృద్ధి బ్యాంక్ (ఐబిఆర్‌డి), అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (ఐడిఎ)తో ప్రపంచ బ్యాంక్ గ్రూప్: 1945లో వాషింగ్టన్‌లో నెలకొల్పారు. పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిలో వర్ధమాన దేశాలకు రుణాలు మంజూరు చేయడం, సాంకేతిక సహాయాన్ని అందించడం చేస్తుంటాయి.

**ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శులు:**

| వరుస | పేరు&జాతీయత | పదవీకాలం |
|---|---|---|
| 1. | ట్రిగ్వేలీ (నార్వే) | 1946-52 |
| 2. | దాగ్ హమర్‌జోల్డ్ (స్వీడన్) విమానప్రమాదంలో మరణించారు) | 1953-61 |
| 3. | యూథాంట్ (బర్మా) | 1962-71 |
| 4. | డాక్టర్ కుర్త్‌వాల్థీమ్ (ఆస్ట్రేలియా) | 1972-81 |
| 5. | జేవియర్ పెరెజ్ డి క్యూలర్(పెరు) | 1982-91 |
| 6. | డాక్టర్ బౌత్రస్ ఘలీ (ఈజిప్ట్) | 1992-96 |
| 7. | కోఫీఅన్నన్(ఐక్యరాజ్యసమితి తొలిస్టాఫర్) | 1997- 2006 |
| 8. | బాన్ కీ -మూన్ (దక్షిణ కొరియా) | 2006 (కొనసాగుతున్నారు) |

**అధికార భాషలు :** ఐక్యరాజ్యసమితి ఆరు భాషలను అధికార కార్యనిర్వహణ (వర్కింగ్) భాషలుగా గుర్తించింది. అవి (1) చైనీస్, (2) ఇంగ్లీషు (3) ఫ్రెంచ్ (4) రష్యన్ (5) స్పానిష్ (6) అరబిక్. వీటిని జనరల్ అసెంబ్లీ 1973లో, భద్రతా మండలి 1982లో ఆమోదించాయి.

**ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ దినోత్సవాలు**

| | | |
|---|---|---|
| ఫిబ్రవరి 21 | - | అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం (యునెస్కో) |
| మార్చి 8 | - | అంతర్జాతీయ మహిళా దినోత్సవం |
| మార్చి 21 | - | అంతర్జాతీయ జాతి వివక్ష నిర్మూలనా దినోత్సవం<br>ప్రపంచ పేదరిక దినోత్సవం (యునెస్కో) |
| మార్చి 22 | - | ప్రపంచ బాలల దినోత్సవం |
| మార్చి 23 | - | ప్రపంచ వాతావరణ పరిశోధనా దినోత్సవం (డబ్ల్యుఎంఓ) |
| | - | క్షయ నిర్మూలనా దినోత్సవం (డబ్ల్యుహెచ్ఓ) |
| ఏప్రిల్ 7 | - | ప్రపంచ ఆరోగ్య దినోత్సవం (డబ్ల్యుహెచ్ఓ) |
| ఏప్రిల్ 23 | - | పుస్తక, కాపీరైట్ దినోత్సవం (యునెస్కో) |

| | | |
|---|---|---|
| మే 3 | - | సూర్య దినోత్సవం (యుఎన్ఇపి) |
| | - | ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం (యునెస్కో) |
| మే 15 | - | అంతర్జాతీయ కుటుంబాల దినోత్సవం |
| మే 17 | - | ప్రపంచ టెలికమ్యూనికేషన్స్ దినోత్సవం (ఐటియు) |
| మే 21 | - | ప్రపంచ సాంస్కృతికాభివృద్ధి దినోత్సవం (యునెస్కో) |
| మే 22 | - | అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం |
| మే 25 | - | ఆఫ్రికా దినోత్సవం |
| మే 29 | - | అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి శాంతి దళ దినోత్సవం |
| మే 31 | - | ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం |
| జూన్ 4 | - | అంతర్జాతీయ శిశుబాధితులపై హింసా వ్యతిరేక దినోత్సవం |
| జూన్ 5 | - | ప్రపంచ పర్యావరణ దినోత్సవం (యునెప్) |
| జూన్ 17 | - | ప్రపంచ ఎడారీకరణ, క్షామ వ్యతిరేక దినోత్సవం |
| జూన్ 20 | - | ప్రపంచ శరణార్థుల దినోత్సవం |
| జూన్ 26 | - | మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం |
| | - | అంతర్జాతీయ హింసా బాధితుల సంఘీభావ దినోత్సవం |
| జూలై 1 | - | అంతర్జాతీయ డాక్టర్స్ డే |
| జూలై 11 | - | ప్రపంచ భూమిపుత్రుల (యుఎన్ఇపిఎ) |
| జూలై మొదటి శనివారం | - | అంతర్జాతీయ సహకార సంఘాల దినోత్సవం |
| ఆగస్టు9 | - | అంతర్జాతీయ భూమిపుత్రుల దినోత్సవం |
| ఆగస్టు 12 | - | అంతర్జాతీయ యువ జనదినోత్సవం |
| ఆగస్టు 23 | - | అంతర్జాతీయ బానిస వ్యాపారస్మారక, రద్దు దినోత్సవం (యునెస్కో) |
| సెప్టెంబర్ 8 | - | అంతర్జాతీయ అక్రమ వ్యాపార దినోత్సవం (యునెస్కో) |
| సెప్టెంబర్ 16 | - | అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షక దినోత్సవం |
| సెప్టెంబర్ చివరి వారం | - | ప్రపంచ మారిటైమ్ దినోత్సవం |
| సెప్టెంబర్ 21 | - | అంతర్జాతీయ శాంతి దినోత్సవం |
| అక్టోబర్ 1 | - | అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం |
| అక్టోబర్ 5 | - | అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం (యునెస్కో) |
| అక్టోబర్ 9 | - | ప్రపంచ తపాలా దినోత్సవం (యుపియు) |
| అక్టోబర్ 16 | - | ప్రపంచ ఆరోగ్య దినోత్సవం (ఎఫ్ఎఒ) |
| అక్టోబర్ 17 | - | అంతర్జాతీయ పేదరిక నిర్మూలనా దినోత్సవం |
| అక్టోబర్ 24 | - | ఐక్యరాజ్యసమితి దినోత్సవం |
| | - | ప్రపంచ అభివృద్ధి సమాచార దినోత్సవం |
| అక్టోబర్ మొదటి సోమవారం | - | ప్రపంచ ఉపాధికల్పనా దినోత్సవం |

| | | |
|---|---|---|
| అక్టోబర్ రెండవబుధవారం | - | అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల నియంత్రణ దినోత్సవం |
| నవంబర్ 6 | - | యుద్ధాలు, సాయుధ సంఘర్షణలలో పర్యావరణ దోపిడీని నివారించే అంతర్జాతీయ దినోత్సవం |
| నవంబర్ 10 | - | ప్రపంచ శాంతి, అభివృద్ధికి సైన్స్ దినోత్సవం (యునెస్కో) |
| నవంబర్ 16 | - | అంతర్జాతీయ క్షయ దినోత్సవం (యునెస్కో) |
| నవంబర్ 20 | - | ప్రపంచ బాలల దినోత్సవం |
| | - | ఆఫ్రికా పారిశ్రామికీకరణ దినోత్సవం (యూనిసెఫ్) |
| నవంబర్ 21 | - | తత్వశాస్త్ర దినోత్సవం (యూనిసెఫ్) |
| | - | ప్రపంచ టెలివిజన్ దినోత్సవం |
| నవంబర్ 25 | - | అంతర్జాతీయ మహిళలపై హింసాకాండ నివారణ దినోత్సవం |
| నవంబర్ 29 | - | పాలస్తీనా ప్రజలకు అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం |
| డిసెంబర్ 1 | - | ప్రపంచ ఎయిడ్స్దినోత్సవం (డబ్ల్యుహెచ్ఒ) |
| డిసెంబర్ 2 | - | అంతర్జాతీయ బానిస నిర్మూలన దినోత్సవం |
| డిసెంబర్ 3 | - | అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం |
| డిసెంబర్ 5 | - | స్వచ్ఛంద ఆర్థిక, సామాజికాభివృద్ధి దినోత్సవం |
| డిసెంబర్ 7 | - | అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం (ఐసిఎఒ) |
| డిసంబర్ 10 | - | మానవహక్కుల దినోత్సవం |
| డిసెంబర్ 11 | - | అంతర్జాతీయ పర్వతారోహణ దినోత్సవం |
| డిసెంబర్ 18 | - | అంతర్జాతీయ పరదేశీయుల దినోత్సవం |

**ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సంవత్సరాలు**

| **సంవత్సరం** | **-** | **అంతర్జాతీయ/ ప్రపంచ అంకిత సంవత్సరం** |
|---|---|---|
| 1967 | - | పర్యాటక |
| 1968 | - | మానవహక్కులు |
| 1970 | - | విద్య |
| 1972 | - | పుస్తక |
| 1973 | - | ఖగోళ శాస్త్రవేత్త |
| 1974 | - | జనాభా |
| 1975 | - | మహిళలు |
| 1979 | - | బాలలు |
| 1981 | - | వికలాంగులు |
| 1983 | - | కమ్యూనికేషన్ |
| 1985 | - | యువజనులు |
| 1986 | - | శాంతి |
| 1987 | - | నిరాశ్రయులకు రక్షణ |

| | | |
|---|---|---|
| 1990 | - | అక్షరాస్యత |
| 1992 | - | అంతరిక్షం |
| 1993 | - | స్వదేశీ జనాభా |
| 1994 | - | కుటుంబం |
| 1995 | - | క్షయ |
| 1996 | - | పేదరిక నిర్మూలన |
| 1998 | - | సముద్రం |
| 1999 | - | వృద్ధులు |
| 2000 | - | శాంతిసంస్కృతి |
| 2001 | - | నాగరికతల మధ్య చర్చ |
| | - | కార్యకర్తలు |
| 2002 | - | పర్వతాలు |
| | - | పర్యావరణ టూరిజం |
| 2003 | - | మంచినీరు |
| 2004 | - | అంతర్జాతీయ బానిసత్వంపై పోరాట సంస్మరణ దినోత్సవం |
| 2005 | - | మైక్రో క్రెడిట్ |

**ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ దశాబ్దాలు:**

| | | |
|---|---|---|
| 1993-2003 | - | రేసిజమ్, జాతి వివక్షతపై పోరాటానికి మూడో దశాబ్దం |
| 1994-2004 | - | ప్రపంచ స్వదేశీ ప్రజల అంతర్జాతీయ దశాబ్దం |
| 1995-2004 | - | ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల చైతన్య దశాబ్దం |
| 1997-2006 | - | ఐక్యరాజ్యసమితి తొలి పేదరికనిర్మూలన దశాబ్దం |
| 2001-2010 | - | ప్రపంచ బాలల శాంతి అహింసా సంస్కృతిదశాబ్దం |
| 2001-2010 | - | అక్షరాస్యతా దశాబ్దం, |
| | - | వలసవాద నిర్మూలన రెండవ అంతర్జాతీయ దశాబ్దం |
| 2005-2015 | - | అభివృద్ధికోసం ఐక్యరాజ్యసమితి విద్యా దశాబ్దం |

# కామన్‌వెల్త్

**వివరణ:**

కామన్‌వెల్త్ 19వ శతాబ్దంలోనే అనధికారికంగా ప్రారంభమైంది. 1867లో కెనడా స్వీయ పాలనా డొమీనియన్‌గా అవతరించిన తొలి వలసవాద దేశం. లార్డ్ రోజ్‌బెరీ 1884లో "కామన్‌వెల్త్" దేశాలు అనే పదాన్ని రూపొందించారు.

ఆ తరువాత ఒకదాని తరువాత మరొక రాజ్యం కెనడా బాటను అనుసరించి స్వతంత్ర పాలిత దేశాలుగా ఆవిర్భవించాయి. 1900లో ఆస్ట్రేలియా, 1907లో న్యూజిలాండ్, 1910లో దక్షిణాఫ్రికా, 1921లో ఐరిష్ ఫ్రీస్టేట్ స్వతంత్ర దేశాలుగా అవతరించాయి.

1926లో సామ్రాజ్యవాద సదస్సులో భాగస్వామ్య దేశాల ప్రధాన మంత్రులు బాల్‌ఫోర్ రిపోర్టును ఆమోదించారు.

బ్రిటిష్ సామ్రాజ్యంలోని స్వతంత్ర ప్రతిపత్తిగల కమ్యూనిటీలను డొమీనియన్‌గా బెల్‌ఫోర్ రిపోర్టు నిర్వచించింది.

"స్టేట్యూ ఆఫ్ వెస్ట్ మినిస్టర్" పేరుతో బ్రిటన్1931లో ఒక చట్టాన్ని రూపొందించి వెంటనే ఆమోదించింది. భారత్ 1935 భారత్ చట్టం క్రింద డొమీనియన్‌గా కొనసాగింది. ఇది 1947లో స్వతంత్రం సంపాదించే వరకూ కొనసాగింది.

### ఆధునిక కామన్‌వెల్త్

రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత బ్రిటిష్ సామ్రాజ్యంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రతి వలసవాద ప్రభంజనం ప్రారంభమైంది. ఆసియా, ఆఫ్రికాలోని అనేక కాలనీలు స్వతంత్ర దేశాలుగా అవతరించాయి.

ఆధునిక కామన్‌వెల్త్‌లో 1949 లండన్ డిక్లరేషన్ టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. భారత్ అసాధారణ సందర్భంగా నిలిచింది. రిపబ్లిక్‌గా మారాలని ఒక వైపు కోరుకుంటూనే కామన్‌వెల్త్‌లో సభ్యదేశంగా కొనసాగింది. దీంతో అసలు కామన్‌వెల్త్ ఆలోచనా విధానానికే సవాల్ ఎదురైంది.

1957లో ఘనా చేరడంతో ఆఫ్రికా, కరేబియన్, మధ్యదరాప్రాంతం, పసిఫిక్ ప్రాంతాల్లోని అనేక దేశాలు సభ్యదేశాలుగా చేరాయి. దీంతో కామన్‌వెల్త్ నేటి రూపం సంతరించుకుంది.

### కామన్‌వెల్త్ సచివాలయం

కామన్‌వెల్త్ సచివాలయాన్ని 1965లో నెలకొల్పారు. ఇది ప్రధాన అంతర్ ప్రభుత్వ ఏజెన్సీ. సభ్యదేశాలు, ప్రభుత్వాల మధ్య సహకారం సంప్రదింపులకు ఇది అవకాశం కల్పిస్తుంది. ప్రధాన కార్యదర్శి దీనికి అధిపతిగా వ్యవహరిస్తారు. ఇది లండన్‌లోని మరల్‌బురో హౌస్‌లో వుంది.

కామన్‌వెల్త్ ఫౌండేషన్ (ఇది కూడా మరల్‌బురో హౌస్‌లోనే వుంది), కామన్‌వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (కెనడాలోని వాంకోవర్‌లో వుంది), కామన్‌వెల్త్ సచివాలయానికి అనుబంధ అంతర్ ప్రభుత్వ సంస్థలుగా వున్నాయి. వివిధ దేశాల అధిపతులు, పాలనా సంస్థలు తీసుకున్న నిర్ణయాలు సచివాలయం విధి విధానాలకు మార్గదర్శకంగా వుంటాయి. ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకునే పరిణామాలపై ఇది సత్వరం ప్రతిస్పందిస్తుంది. అలాగే సభ్యదేశాల అవసరాలను కూడా సత్వరమే పరిగణనలోకి తీసుకుంటుంది. కామన్‌వెల్త్ దేశాల అధిపతుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా కామన్‌వెల్త్ సచివాలయం పనిచేస్తుంది.

కామన్‌వెల్త్ విధి విధానాల నిర్వహణ బాధ్యతను గవర్నర్‌ల బోర్డు పర్యవేక్షిస్తుంది. ఇందులో అన్ని సభ్యదేశాల ప్రభుత్వాలకు ప్రాతినిధ్యం వుంటుంది. ఈ బోర్డు ప్రతి సంవత్సరం మే నెలలో సమావేశమై కార్యకలాపాలను సమీక్షించి బడ్జెట్‌ను ఆమోదిస్తుంది.

బోర్డుకు అనుబంధంగా కార్యనిర్వాహక కమిటీ వుంటుంది. ఈ కమిటీ మూడు నెలలకు ఒకసారి సమావేశమై సెక్రటేరియట్ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది.

## అలీనోద్యమం (నామ్) పుట్టుక, లక్ష్యాలు

రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన వెను వెంటనే ప్రారంభమైన శతాబ్దంలో నామ్ చారిత్రాత్మక మూలాలు వున్నాయి. ప్రచ్ఛన్న యుద్ధ వివాదం నామ్ ఏర్పాటుకు ప్రధాన కారణంగా నిలిచింది. పశ్చిమ, (అమెరికా నేతృత్వంలోని కమ్యూనిస్టు యేతర దేశాలు), తూర్పుదేశాలు (సోవియట్ యూనియన్‌కు అనుబంధంగా వున్న కమ్యూనిస్టు - సైనిక దుర్గాలు) మధ్య సిద్ధాంతపరమైన ఉద్రిక్తతలు, శత్రుత్వాలు నామ్ ఏర్పాటుకు దోహదం చేశాయి.

రెండు ధృవాల ప్రపంచ వ్యవస్థలో కొత్తగా స్వాతంత్రం సంపాదించుకున్న ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలు ఈ రెండు శక్తుల విద్వేషాలకు మధ్యేమార్గంగా ఒక ప్రాతిపదిక ఉండాలని అభిలషించాయి. తమ రాజకీయ స్వాతంత్రం, సార్వభౌమత్వం పరిరక్షించుకుంటూ స్వీయ ఆర్థిక, సామాజిక విధానాలు రూపొందించేందుకు స్వేచ్ఛ వుండాలని అవి ఆకాంక్షించాయి. ఏ ఒక్క దేశంపై ఆధారపడకుండా స్వతంత్రంగా మనుగడ సాగించాలని అవి లక్ష్యంగా నిర్దేశించుకున్నాయి.

### నామ్ ఏర్పాటు

"అలీనోద్యమం" అనే పదాన్ని మొట్టమొదటి సారిగా అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వాడుకలో పెట్టారు. 1954లో కొలంబోలో చేసినప్రసంగంలో ఆయన ఈ పదం వాడారు. అంతర్జాతీయ సంబంధాల వృద్ధికి ఐదు ప్రధాన స్తంభాలను ఆయన ప్రాతిపదికగా ఈ ఉద్యమాన్ని రూపొందించేందుకు దోహదం చేశారు. వాటిని ప్రపంచ వ్యాప్తంగా "పంచశీల్" అని పిలుస్తున్నారు.

నెహ్రూ ప్రతిపాదించిన "పంచశీల్" ఉద్యమంలో ఈ క్రింది ప్రధానాంశాలుగా ఉన్నాయి.

- ✤ ప్రాంతీయ సమగ్రతను గౌరవించడం.
- ✤ ఒకరిపై ఒకరు పరస్పరం దాడిచేసుకోకుండా వుండటం.
- ✤ ఆయా దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా వుండటం.
- ✤ సమానత్వం, పరస్పర ప్రయోజకత్వం.
- ✤ శాంతియుత సహజీవనం.

ఈ పంచశీల సిద్ధాంతాలను 1955 ఏప్రిల్‌లో ఇండోనేషియాలో జరిగిన బాండంగ్ సదస్సులో మరింతగా పటిష్టం చేశారు. ఈ సదస్సులో ఆఫ్రికా, ఆసియా ఖండాలకు చెందిన 29 స్వతంత్ర దేశాలు పాల్గొన్నాయి. ఒక రాజకీయ ఉద్యమంగా నామ్ ఎదగటానికి బాండంగ్ సదస్సు అనేక విధాలుగా దోహదం చేసింది. మాజీ వలసవాద ప్రాంతాల కూటమి మొట్టమొదటిసారిగా సమావేశమైంది. యూరోపియన్ దేశాల భాగస్వామ్యం లేకుండానే ఈ సదస్సు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. వివిధ దేశాలమధ్య సంబంధాల విషయమై అనుసరించాల్సిన మార్గదర్శక సూత్రాలను ఈ సదస్సు రూపొందించింది. వీటిని బాండంగ్ "దశశిల"గా అభివర్ణించడం జరిగింది.

**నామ్ అభివృద్ధి:**

అలీనదేశాల అధిపతుల తొలిసమావేశం బెల్‌గ్రేడ్‌లో 1961 సెప్టెంబర్‌లో జరిగింది. ఇందులో 25దేశాల అధిపతులు పాల్గొన్నారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్, లాటిన్‌అమెరికా దేశాల అధిపతులు హాజరయ్యారు. యుగోస్లావియా నాయకుడు జనరల్ టిటో చొరవతో ఈ సమావేశం జరిగింది. టిటోతో పాటు నామ్ స్థాపక నేతలు ఇందులో పాల్గొన్నారు. భారత్ నుండి జవహర్‌లాల్ నెహ్రూ, ఈజిప్టు నుండి నాజర్ సదస్సులో పాల్గొన్నారు.

1961 బెల్‌గ్రేడ్ సమావేశం తరువాత వరుసగా అనేక అలీనోద్యమ స్థాయి సమావేశాలు జరిగాయి. మొత్తం 14 సమావేశాల్లో అనేక డిక్లరేషన్లు, తీర్మానాలు రూపొందించారు. ఈ సమావేశాలు దాదాపు మూడేళ్ళకు ఒకసారి జరిగాయి.

1964లో కైరోలో జరిగిన సమావేశం నామ్ దేశాలమధ్య ఆర్థిక సహకారం, ఆర్థికాభివృద్ధిలపై ప్రధానంగా దృష్టినిలిపింది. ఐక్యరాజ్యసమితి వాణిజ్య, అభివృద్ధి సదస్సు (యుఎన్‌సిటిఎడి) నిర్వహించాల్సిన పాత్రపై ప్రత్యేకంగా చర్చ జరిగింది.

1970 లుసాకా సదస్సు ఒక శాశ్వత ప్రాతిపదిక సంస్థను నెలకొల్పింది. జాతిపరమైన వివక్షత, కుహనా వలసవాదం, కులపరమైన వివక్షతలకు అంతం పలకాలని ఈ సదస్సు పిలుపునిచ్చింది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని 1973లో అల్జీర్స్‌లో జరిగిన సమావేశం పిలుపునిచ్చింది. వర్ధమాన దేశాలకు ప్రయోజనకరంగా కొత్త అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ (ఎన్ఐఇఒ)ను నెలకొల్పాలని సదస్సు సూచించింది.

1979 హవానా సదస్సు ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై ప్రధానంగా దృష్టి సారించింది.

1983లో న్యూఢిల్లీలో సదస్సును నిర్వహించారు. అణు నిరాయుధీకరణ లక్ష్యాన్ని సాధించే ముందు అణ్వాస్త్రాలను చూపి బెదిరించే విధానానికి తక్షణం స్వస్తిచెప్పాలని ఈ సదస్సు పిలుపునిచ్చింది. 1989లో బెర్లిన్ గోడ పతనం, తూర్పు యూరప్‌లో అనేక రాజకీయ, ఆర్థిక, కమ్యూనిజం కోటలు కూలిపోయిన దరిమిలా నామ్ అవసరం, ప్రయోజనం, ఉనికి గురించి విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో 1989లో బెల్‌గ్రేడ్‌లో నామ్ 9వ సదస్సు జరిగింది. ప్రపంచం ఘర్షణ వైఖరి నుండి సయోధ్య దిశగా పయనిస్తున్న తరుణంలో 9వ నామ్ సదస్సు జరిగింది.

జకార్తాలో 1992లో సదస్సు జరిగే సమయంలో నామ్ భవిష్యత్‌పై గురించి అస్థిరత, అనిశ్చితికి పరిష్కారం లభించింది. వర్ధమాన దేశాలు అభివృద్ధి చెందిన దేశాలతో ఘర్షణవైఖరి అవలంభించకుండా చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని సదస్సు పిలుపునిచ్చింది.

1995 కార్టెగనా సదస్సు, 1998 దర్బన్ సదస్సు కొత్త సహస్రాబ్దిలో నామ్ భవితవ్యంపై చర్చించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళపై ఏకాభిప్రాయం 2003లో కౌలాలంపూర్‌లో జరిగిన 13వ సదస్సులో వ్యక్తమైంది.

14వ సదస్సు హవానాలో 2006లో జరిగింది. 116 వర్ధమాన దేశాలు ఇందులో పాల్గొన్నాయి. ప్రచ్ఛన్నయుద్ధం ముగిసిన తరువాత వర్ధమాన దేశాల ప్రయోజనాల పరిరక్షక సంస్థగా నామ్‌కు ప్రముఖ పాత్ర వుందని సదస్సు భావించింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/General+Knowledge

* * *